క్లుప్తంగా

బీఆర్‌ఎస్ వెంటే ప్రజలు



రఘునాథపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ వెంటే ఉన్నారని, తిరిగి మూడోసారి అధికారంలోకి రానుందని లింగాలఘణపురం జెడ్పీటీసీ, ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆయన స్వగ్రామమైన మాదారంలో ఆయన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు పూర్తి విశ్వాసం చూపారన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధితో పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి ఘన విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 3న వెలువడే ఫలితాలు ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు కానున్నాయని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ గుడి రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు బాల్నె శ్రీనివాస్, మాల్యానాయక్, కెతావత్ నర్సింహ, ఉమ్మగోని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

బచ్చన్నపేట: ఇంటిలో నుంచి వెళ్లిన వ్యక్తి బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటన ఈ నెల 28న జరుగగా ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దేవర లక్ష్మయ్య (45) అనే వ్యక్తి మంగళవారం ఇంటిలో నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల పాటు వెతికారు. గ్రామానికి చెందిన అన్నెబోయిన రమేష్ అనే రైతు వ్యవసాయ బావిలో చెప్పులు కనిపించడంతో అందులోని నీటిని సర్పంచ్ పంజాల తారశ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో మోటర్లు బిగించి నీటిని తోడారు. అయినా నీటి ఉధృతికి శవాన్ని బయటకు తీసేందుకు ఇబ్బందులు కలుగడంతో అగ్నిమాపక సిబ్బందిని రంగంలోకి దిగి శవాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య అరుణ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బచ్చన్నపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న నవవరుడు



స్టేషన్‌ఘన్‌పూర్ : ఘన్‌పూర్‌కు చెందిన ఎం.పవన్‌కల్యాణ్ వివాహం ఈనెల 29న జరిగింది. గురువారం రిసెప్షన్ ఉంది. స్థానిక పోలింగ్‌స్టేషన్‌కు చేరుకుని ఓటుహక్కును వినియోగించుకున్న అతడిని అందరూ అభినందించారు.

నరేందర్‌పై కేసు నమోదు

రామన్నపేట: ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద ఎమ్మెల్యే నరేందర్‌పై కేసు నమోదు చేసినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వరంగల్ దుర్గేశ్వరస్వామి గుడి వీధి శాంతినికేతన్ హైస్కూల్‌లోని 44వ పోలింగ్ బూత్‌లో పోలింగ్ సరళిని పరిశీలిస్తూ ఫోన్‌లో మాట్లాడిన నరేందర్.. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించారు. దాంతో ఎమ్మెల్యే నరేందర్‌పై మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఇన్‌చార్జ్ కే.రాజయ్య ఫిర్యాదు చేయగా గురువారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ఓటు వేసి వస్తుండగా ప్రమాదం

గీసుకొండ: మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆర్చ్‌గేట్ సమీపంలో వరంగల్ -నర్సంపేట రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖానాపురం మండలం రంగంపేటకు చెందిన వి.రవీందర్, ఆయన భార్య మానస, కుమారులు హర్షవర్ధన్, చైతన్య గ్రామంలో ఓటు వేసి వస్తుండగా సాయంత్రం వరంగల్ వైపు నుంచి వస్తున్న వారి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మానసకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు కాగా వారికి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో 23వ మండల పూజలు కొనసాగుతున్నాయి. గురువారం అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గందె సంజీవరావు-సుజాత, డాక్టర్ గందె వెంకటేష్-కావ్య స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, శింగిరికొండ వేణుగోపాల్, శ్రీరాముల కార్తీక్, భూపతి రాజశేఖర్, భరత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్



చిల్పూరు: ఓటేసిన జెడ్పీ చైర్మన్ కుటుంబసభ్యులు



స్టేషన్‌ఘన్‌పూర్: వడిచర్లలో ఓటుహక్కు వినియోగించుకున్న యువత



స్టేషన్‌ఘన్‌పూర్: మీదికొండలో..



జనగామ: ధర్మకంచ పాఠశాలలో బారులుదీరిన ఓటర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. పలు నియోజకవర్గాల్లో చిన్నా చితక సంఘటనలు మినహా ఎన్నికలు సజావుగా జరిగాయి. ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు కేవలం 9 శాతం పోలింగ్ మాత్రమే జరిగింది. 11 గంటల వరకు 32 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 44 శాతం, మూడు గంటల వరకు 62.40 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 76.25 శాతం పోలింగ్ నమోదైంది. కాగా మొత్తం పోలింగ్ పూర్తయ్యేవరకు ... శాతం పోలింగ్ జరిగినట్లు ఆర్‌ఓ వాసం రామ్మూర్తి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజు, ఎస్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకున్నారు. కాగా ఘన్‌పూర్ పోలింగ్‌కేంద్రాన్ని డీసీపీ సీతారాం పరిశీలించారు.

కనీస సౌకర్యాలు కరువు..

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఎన్నికల అధికారులు విఫలమయ్యారు. మీదికొండ, రాఘవాపూర్ తదితర గ్రామాల్లో టెంట్, తాగునీరు సౌకర్యాలు లేక ఓటర్లు అవస్థలకు గురయ్యారు. వృద్ధులు, దివ్యాంగులను వీల్‌చైర్స్‌లో పోలింగ్ కేంద్రానికి తరలించి ఓట్లు వేయించారు.

పోలింగ్‌కేంద్రాలను సందర్శించిన అబ్జర్వర్

మండలంలో సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలుగా గుర్తించిన స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, ఇప్పగూడెం పోలింగ్‌కేంద్రాలను ఎన్నికల ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ తులేశ్వర్‌ప్రసాద్ పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా బాధ్యతగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

ఓటుహక్కును వినియోగించుకున్న అభ్యర్థులు

ఘన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 119వ బూత్‌లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా స్థానిక ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన 118వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు మండలంలోని పోలింగ్‌కేంద్రాలను సందర్శించి ఎన్నికల తీరును పరిశీలించారు.

నర్మెటలో..

నర్మెట: మండలంలో 22 పోలింగ్ బూత్‌లలో మొత్తం 19,825 ఓటర్లుండగా అందులో పురుషులు 9,900, స్త్రీలు 9,925. నిశబ్దవాతావరణంలో జరిగిన పోలింగ్‌తో ఓటరు నాడి అతుపట్టని బీఆర్‌ఎస్, కాంగ్రెస్ శ్రేణుల్లో గెలుపెవరిదనే ఉత్కంఠ నెలకొంది. పోటీలోని ప్రధాన పార్టీల అభ్యర్థులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆరుట్ల దశమంత్ రెడ్డి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. స్వగ్రామమైన గండి రామారంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు గద్దల పద్మా నర్సింగారావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 294 పోలింగ్ బూత్‌ల్లో 2,51,490 మంది ఓటర్లు ఉండగా 81.23శాతం పోలింగ్ నమోదు అయిన్నట్లు తెలిపారు. 2018లో జరిగిన ఎన్నికల్లో 89.01శాతం పోలింగ్ నమోదు కాగా 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 81.23శాతం పోలింగ్ నమోదయిందని, 2018తో పోలిస్తే పాలకుర్తి నియోజకవర్గంలో 7.78 శాతం పోలింగ్ తగ్గిందని తెలిపారు.

జనగామ మండలంలో 85 శాతం..

జనగామ రూరల్: మండల వ్యాప్తంగా జరిగిన పోలింగ్ అక్కడక్క స్వల్ప ఘర్షలతో ముగించింది. మండల వ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు 85 శాతం పోలింగ్ జరిగినట్టు అధికారులు తెలిపారు. మండలంలోని పెంబర్తిలో ఉదయం నుంచి మందకోడిగా సాగిన పోలింగ్ సాయంత్రం ఒక్కసారిగా పుంజుకొని 7 గంటల వరకు సాగింది. ఎర్రకుంట తండాలో 96 శాతం పోలింగ్ నమోదు అయింది. శామీర్‌పేట, పెద్దరాంచర్ల, వడ్లకొండ, ఓబుల్‌కేశాపూర్, గోపిరాజుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రచారంలో కొంత స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. పసరమడ్లలో అధికారి పక్షపాతంగా ఓటును కాంగ్రెస్‌కు వేయిస్తున్నట్లు ఏజెట్ తెలపడంతో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడగా వెంటనే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ అక్కడి బీఎల్‌ఓతో మాట్లాడారు.

రఘునాథపల్లిలో 86.21..

రఘునాథపల్లి: మండలంలో గురువారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. 43,338 మంది ఓటర్లకుగాను ఎప్పుడు లేని విదంగా 86.21 శాతం పోలింగ్‌తో 37,361 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటర్లు బారులు తీరారు. ఈ సారి వలస పోయిన ఓటర్లను సొంతూర్లకు తీసుకవచ్చి ఓట్లు వేయించడంలో పార్టీల నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి రఘునాథపల్లిలో పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మండలంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల పరిధిలో 15,322 మంది ఓటర్లు ఉండగా 13,633 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 88.97 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

పరిశీలన..

పాలకుర్తి: నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సరళిని బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు దయాకర్‌రావును కలిశారు. అలాగే మండలంలోని దర్దేపల్లిలో ఎన్నికల సరళిని మంత్రి సతీమణి ఉషాదేవి పరిశీలించారు. కాగా, అదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి వచ్చి ఎన్నికలను పరిశీలించారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండలంలోని 32 గ్రామ పంచాయతీలకుగాను 41 పోలీంగ్ బూత్‌ల్లో మొత్తం ఓటర్లు 36,051 గాను 32,177 పోలీంగ్ జరుగగా 89 శాతం నమోదయ్యింది.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: మండలంలోని అన్నీ గ్రామాల్లో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటల నుంచి మొదలైన పోలింగ్ వడిచర్ల, వనపర్తి, నాగారంలో రాత్రి వరకు కొనసాగింది. ఆయా గ్రామాల్లో బతుకు దెరువు కోసం పట్టణాలకు వెళ్లిన యువత ఉత్సాహంగా వచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. మండలంలో 7 గంటలకు మొదలైన పోలింగ్ సరళిని పరిశీలిస్తే 9 గంటలకు 14 శాతం, 11 గంటలకు 30, ఒంటి గంటకు 47, 3 గంటలకు 62 శాతం నమోదైంది. మండలంలో సుమారుగా 85 శాతంపైగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. నాగారంలో ఒకే పోలింగ్ బూత్ ఉండడం అందులో 1100 ఓట్లకు పైగా ఉండడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఎన్నికల సిబ్బంది పనితనంలో జాప్యం జరుగుతుండడంతో ఓటింగ్ ఆలస్యమౌతున్నట్లు తెలిసింది. మండలంలోని వడిచర్లలో 6.45 గంటలకు, వనపర్తిలో 7 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

నెల్లుట్లలో..

మండల కేంద్రం, నెల్లుట్ల పోలింగ్ కేంద్రాలను బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి పరిశీలించారు.



జనగామ: ప్రభుత్వ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని మూసివేస్తున్న అధికారులు



చిల్పూరు: ఓటేసేందుకు వృద్ధుడిని ఎత్తుకొస్తున్న వలంటీర్లు



నర్మెట: మచ్చుపహాడ్‌లో బారులుదీరిన ఓటర్లు



లింగాలఘణపురం: వనపర్తిలో..



జఫర్‌గఢ్: ఓటుహక్కును వినియోగించుకున్న యువత



బచ్చన్నపేటలో..



దేవరుప్పులలో..



నర్మెటలో..



రఘునాథపల్లి: ఓటు హక్కు వినియోగించుకున్న మహిళలు



తరిగొప్పుల: ఓటు వేసేందుకు బారులుదీరిన జనం



నర్మెట: బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి



దేవరుప్పుల: ఓటర్లకు నమస్కరిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి



తరిగొప్పుల: సిబ్బందితో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి



ఓటు వేసి వస్తున్న దివ్యాంగుడు



కొడకండ్ల: వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకొస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



జనగామలో..



తరిగొప్పుల: పోలింగ్ కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



బీఎల్‌ఓతో మాట్లాడుతున్న పల్లా సతీమణి నీలిమ



దేవరుప్పుల: పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి



చిల్పూరు: రాజవరంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



కడవెండిలో ఓటు వేసిన స్వతంత్ర అభ్యర్థి ఉపేందర్



ఖిలాషాపూర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



జనగామ రూరల్: పెంబర్తిలో బాలురుదీరిన ఓటర్లు



నర్మెట: గండిరామారంలో ఓటు హక్కును వినియోగించుకున్న గద్దల పద్మ నర్సింగారావు



జఫర్‌గఢ్: రేగడితండాలో..



ఘన్‌పూర్‌లో ఓట్లు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



రఘునాథపల్లి: వీల్‌చైర్‌లో ఓటరును తీసుకెళ్తున్న సిబ్బంది



దేవరుప్పుల: కోలుకొండలో..



కొడకండ్ల: మొండ్రాయిలో బారులుదీరిన ఓటర్లు